విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, ఏప్రిల్ 2024

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే

## ● జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా శుభాకా ంక్షలు తెలియజేశారు. నేడు దేశంలో మనం స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నామంటే మహాత్మా జ్యోతిబా పూలే గొప్ప వ్యక్తులు వారు చేసిన కృషి కారణ మన్నారు. చరిత్రలో జ్యోతిబాపూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నేటికీని కీర్తిం పబడుతున్నారని తెలిపారు. నేటి యువత జ్యోతిబా పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకో వాలన్నారు. జ్యోతిరావుపూలే ఆనాడే అంటరానితనం, కులవివక్షత నిర్మూలన, మహిళో ద్ధరణ, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లాలో మహిళల నిష్పత్తి శాతం పెరిగిందన్నారు. జరగబోయే సాధారణ ఎన్నికల్లో మహిళలు ఎక్కువ శాతం బయటికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీసీ వెల్ఫేర్, ఐసిడిఎస్, సాంఘిక సంక్షేమ శాఖల తరఫున మహిళల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టాలని, ఇందు కోసం అధికారులు అంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, మహిళలు, బాలికల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. కేజీబీవీ, ఇతర పాఠశాలల జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని, బహు మతులు గెలవాలని ఆకాంక్షించారు. జ్యోతిబా పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, ఎస్డీసి ఆనంద్, డీపీవో ప్రభాకర్ రావు, ఐసీడీఎస్ పీడీ బీఎస్ శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ఐఅండ్‌పీఆర్ డీఐపీఆర్వో గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే.. రంజాన్

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం:** క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పర్వదినం అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ఈద్ ఉల్ ఫితర్ ముగిసిన శుభవేళ గురువారం నగరంలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆయనతో పాటు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ,అనంత మేయర్ మహ మ్మద్ వసీం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకుని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అల్లా దీవెనలతో సమస్త మానవాళికి సకల శుభాలు కలగాలన్నారు. పవిత్ర ఖురాన్ బోధనలు యుగ యుగాలుగా మానవాళిని ప్రభావితం చేస్తున్నాయని, రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మారుతాడన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, కో ఆప్షన్ సభ్యుడు శంశుద్దీన్, మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా, నాయకులు ఖాదర్, జావిద్, పలువురు మైనార్టీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

**విశాలాంధ్ర-కూడేరు:** మండల కేంద్రంలోని మరుట్ల రెండోకాలనికి చెందిన టీడీపీ నాయకులు కురుబ రామన్న, గొల్ల రవి గురువారం వైస్సార్సీపీ లోకి చేరారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి. నాయకులు వడ్డే గంగాధర్, దేవేంద్ర, మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సామాన్యుడికి అడుగడుగునా ప్రజలు నీరాజనం..

**విశాలాంధ్ర-శింగనమల :** శింగనమల మండలం పెరవలి, పెద్ద జలాలపురం గ్రామంలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ సిపి గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ లిఖిత, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, మరియు పార్టీ శ్రేణులతో కలసి వీరాంజనేయులు ప్రచార కార్యక్రమాన్నిచేపట్టారు. హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు, ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, పథకాలు ఇలానే కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### జోరుగా టీడీపీ ఎన్నికల ప్రచారం..

**విశాలాంధ్ర-శింగనమల:** బుక్కరాయసముద్రం మండలం గోవిందంపల్లి భద్రంపల్లి కొత్తపల్లి గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణ శ్రీ బుక్కరాయ సముద్రం మండలంలోని గోవిందం పల్లి, భద్రంపల్లి, కొత్తపల్లి, పర్యటించి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని బండారు శ్రావణిశ్రీ ఓటర్లని అభ్యర్థించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి అధికార ప్రతినిధులు శ్రీధర్ బాబు, దేగల కృష్ణమూర్తి బీకేఎస్ మండల కన్వీనర్ అశోక్ శింగనమల మాజీ కన్వీనర్ చితంబరి దొర పొడ రాళ్ల రవీంద్ర, గుర్రం లక్ష్మీనారాయణ పెద్ద నాగ ముని, సరేంద్ర కుమార్ యాదవ్, వడ్డే రామకృష్ణ, చంద్రాయుడు కొయ్య గూర పెద్దన్న, మొండిపోగుల ఎర్రిస్వామి, సుంకర తిరుమలయ్య, నారాయణ స్వామి, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

### సంక్షేమం కావాలంటే మళ్లీ జగనే రావాలి..

**విశాలాంధ్ర-కణేకల్లు:** మండలంలోని ఎన్.హనుమపురం గ్రామంలో స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి మెట్టుకార్యక్రమం భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మెట్టు విశ్వనాథ్ రెడ్డి. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డిని, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### వైభవంగా అంజన్న రథోత్సవం...

**విశాలాంధ్ర-డీహీరేహాళ్:** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మురడి ఆంజినేయస్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి బ్రహ్మ రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారికి ఆలయ అర్చ కులు ఉదయాన్నే గంగపూజ, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, పుష్ప అలంకరణ, మహామంగళహారతి, తీర్థ ప్రసాదాలు, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం స్వామివారి బ్రహ్మరథోత్సవాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వసుందర్యంగా అలంకరించారు. స్వామివారి మూల విరాట్‌ను అందులో ఉంచి ఆలయం వద్ద నుండి పాదల కట్టవరకు రథోత్సవాన్ని లాగారు. ఈ రతోత్సవంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆంధ్ర, కర్ణాటక నుండి వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండ మండలంలోని షేక్షానుపల్లి,చిన్న ముస్టూరు గ్రామాలకు చెందిన 50 టీడీపీ కుటుంబాలు గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరిలో షేక్షానులల్లి గ్రామానికి చెందిన జేసిబి పూసల రమేష్ ఆధ్వర్యంలో 30 టీడీపీ కుటుంబాలు పార్టీలో చేరాయి. అదే విదంగా చిన్న ముస్టూరు గ్రామానికి చెందిన 20 వడ్డెర కుటుంబాలు టిడిపిని వీడి వైస్సార్సీపీలో చేరాయి.మాజీ ఎమ్మెల్యే వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తమను నమ్మి వచ్చిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కులం, మతం, వర్గం, భేదం, ప్రాంతం అనే తేడా లేకుండా పాలన సాగిస్తూ, సంక్షేమాన్ని అందిస్తున్నట్టు వెల్లడించారు. షేక్షానుపల్లి గ్రామానికి చెందిన జేసిబి పూసల రమేష్, బాన్నేల రమేష్, రామిరెడ్డి, కొమ్మే ఈశ్వర్, ప్రసాద్, దాదా, గొరవ పవన్,రాజప్ప,అయ్యప్ప రెడ్డి, గొరవ మల్లయ్య, గొరవ మల్లికార్జున, గోపాల్,విజయ్, సురేంద్ర, వన్నూరు స్వామి తదితరులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు. చిన్న ముస్టూరు గ్రామానికి చెందిన నాగరాజు, లాలు స్వామి, తిమ్మప్ప, మల్లి, రాధమ్మ వీరాంజి, శంకరప్ప, సాయి, ఓబులరాజు, వీరాంజనేయులు, కృష్ణ మూర్తి, సూరి, వీ.లాలూస్వామి, రామాంజనేయులు,వన్నూరు స్వామి తదితరులు పార్టీలో చేరారు. అనంతరం యువనేత వై.ప్రణయ్ రెడ్డిని కలిసి సన్మానించారు.

### అబ్జర్వర్ల రాక దృష్ట్యా జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టాలి

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** ఎన్నికల అబ్జర్వర్ల రాక దృష్ట్యా జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశిం చారు. జిల్లాకు సాధారణ ఎన్నికల అబ్జర్వర్‌ల రాక నేపథ్యంలో గురువారం అనంతపురం నగరం లోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో అవసరమైన మరమ్మతులు శాశ్వతంగా నిలిచేలా చేపట్టాలని, అతిథి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అవసరమైన చైర్స్, టేబుల్స్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజీ లేకుండా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని, అబ్జర్వర్లకు అవసరమైన రిపోర్టులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అబ్జర్వర్ల కోసం ఏర్పాటుచేసిన అధికారుల టీంలు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, ఆర్డీఓ జి.వెంకటేష్, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, నోడల్ అధికారులు, లైజన్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

### బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**విశాలాంధ్ర-ఉరవకొండ:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఉరవకొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక వైస్సార్సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు సమాన హక్కులు కావాలని అనేక పోరాటాలు నిర్వహించారని చెప్పారు. పేదరికంలో జన్మించిన పూలే సమాజం పట్ల తనకున్న పూర్తి అవగాహనతో అనేక దురాచారాలపై పోరాటం చేసి, బాల్య వివాహాలు, రెండు గ్లాసుల పద్ధతి వంటి వాటిని రూపుమాపేందుకు అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### యువత ఓటు హక్కును ఆయుధంగా మార్చుకో..

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** కురుగుంట గ్రామ పరిధిలో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్స్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ మరియు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుల సుంకర రమేష్ పాల్గొని వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కును పొందాలని దీనికోసం కురుగుంట గ్రామం నందు గురువారం ప్రత్యేక డ్రైవ్ను నిర్వహించి అనేకమందికి ఓటర్ ఎన్రోల్ చేయించడం జరిగింది. స్వీప్ చేయండి కార్యక్రమంలో భాగంగా ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఓటు హక్కు వినియోగం ఓటును దుర్వినియోగం కాకుండా ధన వస్తు మద్యానికి అమ్ముకోకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సి.భరత్ సాయి వర్ధన్, అభిషేక్, సాకే రాజా నెహ్రూ యువ కేంద్రం జాతీయ యువ వాలంటీర్లు జి.నందిత, కురబ దివ్యతేజ, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శివ, మహేంద్ర ధోని తదితరులు పాల్గొన్నారు.

### దండుకు శుభాకాంక్షలు తెలిపిన ముస్లీం యువత

**విశాలాంధ్ర-శింగనమల:** ముస్లిం సోదర సోదరీమణులు పవిత్రంగా అల్లా స్మరణతో, భక్తి పారవశ్యంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి, నెలవంక రాకతో పండుగ వాతావరణంలో ప్రత్యేక ప్రార్థనలతో ముస్లిం సోదర సోదరీమణులు జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కార్యాలయంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ రంజాన్ పండుగ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని, అల్లా అను గ్రహం కోసం 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండడం గొప్ప విషయ మన్నారు. ఇస్లాం అంటే మత సామరస్యానికి ప్రతీక అని ప్రతీ ఒక్కరు ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని, అల్లా చల్లని దీవెనలతో ప్రజలు సుఖసంతో షాలతో జీవించాలని ఆకాంక్షించారు. ముస్లీం యువత బాబావలి, దాదు, సర్ఫయాజ్ మౌలా, అమీ నాబీగారిమహ్మద్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారా యణ, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం బిసి సెల్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, శింగనమల మండల తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, మల్లిఖార్జున, రంగస్వామి, దండు ప్రకాష్, నాయీ బ్రాహ్మణ సాధికారత కమిటీ సభ్యులు వెంకటప్ప పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనే టీడీపీ లక్ష్యం : దగ్గుపాటి ప్రసాద్

**విశాలాంధ్ర బ్యూరో -అనంతపురం:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని అనంతపురం అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పూలే 198వ జయంతి కార్యక్రమంలో భాగంగా జెడ్పీ కార్యాలయం ఆవరణంలో ఉన్న పూలే విగ్రహానికి దగ్గుపాటి ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే అందరికీ ఆదర్శప్రాయం అని, ఆ రోజుల్లోనే పాఠశాలలను నెలకొల్పిన మహనీయులు జ్యోతిబాపూలే అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం టీడీపీ కృషి చేస్తోందన్నారు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు బడుగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మరింత ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి, వెంకటనారాయణ, బీసీ సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, నగర మాజీ అధ్యక్షుడు కృష్ణకుమార్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల నరసింహులు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గంగవరం బుజ్జి, మాజీ జెడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ తనయుడు ఉమర్, బిసి సెల్ నాయకులు ప్రసాద్, మధు, కుమార్, డిస్ ప్రకాష్, గోపాల్, వెంకటేష్ ఈశ్వరయ్య, రాజు, ఎన్.బి.కె గోపాల్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, గంగారామ్, టిడిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ నాయకులు జాఫర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

### గుట్టుచప్పుడు కాకుండా ఎలా నియమిస్తారు..

**విశాలాంధ్ర-బొమ్మనహాల్:** బొమ్మనహాల్ మండలం ముస్లింలకు కాజీగా గుట్టు చప్పుడు కాకుండా ఎలా నియమిస్తారని బొమ్మనహాల్ మండలంలోని దర్గా హొన్నూర్ గ్రామానికి చెందిన ముస్లిం సంఘం ప్రశ్నించింది. గురువారం శర్మాస్, షఫీ, రజాక్ సాబ్, ఖాజావలి విలేకరులతో మాట్లాడుతూ. కలహొల్ల గ్రామానికి చెందిన యూసఫ్ వలిను ఖాజీగా నియమిస్తూ ఎలా ఉత్తర్వులు ఇస్తారని ప్రశ్నించారు. ఖాజీ మహమ్మద్ సాబ్ వారి కుటుంబం 450 ఏళ్ల నుండి తర తరాలుగా కొనసాగుతున్నారని వారిని కాకుండా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే యూసఫ్ వలీ ని నియమిస్తూ ఉత్తర్వులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ను, ఒక్ఫోర్డు ను కలిసి యూసఫ్ వలీని కొనసాగించకుండా ఆయనకు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ శర్మస్వలి, మహబూబ్ బాషా, రఫీ, జాకీర్ సాబ్, బాబా ఫక్రుద్దీన్, సులేమాన్, సైపుల్ల పాల్గొన్నారు.

### విరాళమిచ్చి వైసీపీలో చేరిన అభిమాని

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై అభిమానంతో ఓ వ్యక్తి పార్టీకి విరాళం ఇచ్చి మరీ వైసీపీలో చేరాడు. విడపనకల్లు మండలం ఆర్.కొట్టాల గ్రామానికి చెందిన అడవిరాజు జగన్ అభిమాని గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైస్సార్సీపీ లో చేరారు. చేరిన అనంతరం పార్టీ ఫండ్ కింద రూ.10 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యేకి అందజేశారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అతనిచ్చే విరాళం తనకు స్ఫూర్తి నిచ్చిందని చెప్పారు. అడవి రాజు మాట్లాడుతూ సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ కార్య క్రమాల వల్ల రాష్ట్రంలో ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని మరలా గెలిపించుకోవాలని వైసీపీలో చేరినట్లు ,పార్టీ ఫండ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు మండల నాయకులు పాల్గొన్నారు.

### మున్సిపల్ చైర్మన్‌కి సత్కారం

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పట్టణంలోని సంజీవ్ నగర్ ఫస్ట్ రోడ్‌లో గురువారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్ద స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డిని రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువ కప్పి సత్కరించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ, స్వర్ణకారులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే స్వర్ణకారుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని సత్కరించామన్నారు. జెసి.ప్రభాకర్ రెడ్డితోనే స్వర్ణకారుల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గతంలో జేసీ ప్రభాకర్ రెడ్డి హయాంలో స్వర్ణకారులకు ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత జేసీ ప్రభాకర్ రెడ్డి దేనన్నారు. రాబోవు రోజుల్లో స్వర్ణకారుల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

### కర్ణాటక మద్యం పట్టవేత

**విశాలాంధ్ర- డీహీరేహాళ్:** మండల పరిధిలోని ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద చెక్‌పోస్టు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా రాయదుర్గం పట్టణం లోని లక్ష్మీనగర్‌కు చెందిన సునిల్ అనే వ్యక్తి కర్ణాటక నుండి మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆ వ్యక్తి నుండి కర్ణాటక మద్యం 96(90ఎంఎల్) టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడుల్లో జమేదార్ నారాయణ, కనిస్టేబుల్ నాగరాజ్, రామాంజిని తదితరులు ఉన్నారు.

## ఇస్లాం అంటే మత సామరస్యానికి ప్రతీక : సీపీఐ అభ్యర్థి, జిల్లా కార్యదర్శి జాఫం

**విశాలాంధ్ర - అనంతపురం వైద్యం :** ఇస్లాం అంటే మత సామరస్యానికి ప్రతీక అని.. ప్రతీ ఒక్కరు ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని అనంతపురం సీపీఐ అభ్యర్థి జాఫర్ పిలుపునిచ్చారు. రంజాన్ పర్వదినం సందర్భంగా అశోక్ నగర్ లోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దల సందేశాన్ని విన్నారు. ప్రార్థనల అనంతరం ఈద్గా నుంచి బయటకు వచ్చిన ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకముందు సప్తగిరి సర్కిల్ లోని మసీదు వద్ద కూడా ముస్లిం సోదరులను కలుసుకుని ఈద్ ముబారక్ తెలియజేశారు. అక్కడ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ అభ్యర్థి జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం, సహాయం, ధానగుణం, కష్టసుఖాలను పరస్పరం పంచుకునే సద్గుణాలను ఈ పవిత్ర రంజాన్ మాసం నేర్పిందన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అన్నారు. అల్లాహ్ దీవెనలతో అందరికీ సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున, తాజుద్దీన్, ఫిరోజ్, నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు మేలు చేసే వైసీపీని అధికారంలోకి తెద్దాం

**విశాలాంధ్ర-రాప్తాడు:** అన్ని వర్గాలకు మేలు చేసే వైసీపీని అధికారంలోకి తెద్దామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం చెన్నే కొత్తపల్లి మండలం చిన్నపరెడ్డిపల్లి, కనుముక్కల, ఓబులంపల్లి, ఆమిదాలకుంట, నాగిశెట్టిపల్లి, వెల్దుర్తి, గంగినేపల్లి తాండా, అడవి బ్రాహ్మణపల్లి, యర్రోనిపల్లి తాండా, యర్రోనిపల్లి, గంగినేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఏది చెప్పినా నిజం, నమ్మకం చంద్రబాబు ఏది చెప్పినా అపద్ధం, మోసం అన్నారు. సీఎం జగన్ వచ్చిన తర్వాత వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఇంటికీ పథకాలు అందజేసేలా చేశారన్నారు. గ్రామాల్లో టీడీపీ వాళ్లు మభ్య పెడుతున్నారని... 25 ఏళ్లు అధికారంలో ఉండి ప్రజలకు మంచి చేసేందుకు చేతకాని వాళ్లు ఈరోజు అమాయకులను పట్టుకుని చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ఇంకా బతికే ఉందని ఉనికి కాపాడుకునేందుకు అనేక పాట్లు పడుతున్నార న్నారు. ఓడిపోయిన వెంటనే ప్రజలను పట్టించుకో కుండా పరిటాల కుటుంబం హైదరాబాద్‌కు వెళ్లి పోయిందన్నారు. తాను 2009, 2014 రెండు సార్లు ఓడిపోయినా అయినా ఇక్కడి నుంచి వెళ్లిపో లేదన్నారు. 2019 ఎన్నికల్లో 25 వేల మెజార్టీతో నన్ను గెలిపిస్తే మీరంతా చెప్పుకునేలా 25 పనులు చేపట్టానని, వాళ్లు 25 ఏళ్ల చరిత్రలో చేయలేని పనులను కేవలం ఈ ఐదేళ్లలో చేసి చూపించానన్నారు. వారి మండలంలోనే ఉన్న పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావడంతో నియోజకవర్గమంతా భూగర్భ జలాలు పెరిగాయన్నారు. గంగుల భానుమతి, సానే రాజా రెడ్డి, మండల కన్వీనర్ నర్సిరెడ్డి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, ఏప్రిల్ 2024



# ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు అల్పాహారం పంపిణీ..

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 150 మంది రోగులకు శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు అల్పాహారపు లో భాగంగా పాలు, బ్రెడ్, బిస్కెట్టు నువ్వు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా పొలమాడ రూప రాగిణి వ్యవహరించారు. ఈ అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని వైద్యులు, సిస్టర్ల చేతులు బిజీగా పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి, వైద్యులు నజీర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అల్పాహారాన్ని ఉదయాన్నే ఇవ్వడం నిజంగా అభినందించే తగ్గ విషయమని, మానవతా విలువలు పెరిగేలా శ్రీ సత్యసాయి భజనిమండలి వారు చేస్తున్న సేవలు మరుపురానివని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరపున వారు భజన మండలికి కృతజ్ఞతలను తెలియజేశారు. శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని, పుట్టపర్తి బాబా ఆశీస్సులతో కూడా నిర్వహించడం మాకెంతో సంతృప్తిని ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు.

# కళాకారులను విస్మరించిన ప్రభుత్వం..

**విశాలాంధ్ర-ధర్మవరం:** ప్రస్తుత అధికార పార్టీ, వైయస్సార్సీపి ప్రభుత్వం కళాకారులను పూర్తిగా విస్మరించిందని కళాకారుల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బెస్త శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను కాపాడాలని, కను మరుగు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం వీటిని గమనించి, కళాకారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన కళాకారులకు 45 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి, నెలకు రూ.6 వేల పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో అనేకమంది కళాకారులు వారి యొక్క కళలు అంతరించిపోయి, జీవనాధారం కోల్పోయి వీధిన పడ్డారని తెలిపారు. నేడు కళాకారులతో రాజకీయ పార్టీల సభలను విజయవంతం చేసుకోవడానికి ఉపయోగించుకుంటున్నానే తప్ప, వారి అభివృద్ధి పట్ల ఎందుకు శ్రద్ధ చూపలేకపోతున్నారని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో గుర్తింపు ఉన్న కళాకారులు కళా రంగానికి సంబంధించి తోలు బొమ్మలాట, కీలుగుర్రాలు, చెక్కభజన, యక్షగానం, కోలాటం, ఇవన్నీ కళలతో పాటు మన రాష్ట్రంలో అధికంగా ఉన్నాయన్నారు. మోహన్ నాయుడు, వన్ను శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థులను గెలిపించండి..

**విశాలాంధ్ర - కొత్తచెరువు:** పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను, ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బామ్మర్ది రాఘవ రెడ్డి కోరారు. మండల పరిధిలోని కోడప గానిపల్లి, వేములేటి పల్లి, గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా వేమిలేటి పల్లెలో, ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందన్నారు. మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, సర్పంచ్ అలివేలమ్మ, వైసీపీ నాయకులు రఘునాథరెడ్డి, నరసింహారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వాల్మీకి శంకర్, అంగడి సత్తి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మరోసారి ఎమ్మెల్యే కావాలి..

**విశాలాంధ్ర-ధర్మవరం:** మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావాలని, అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా విజేత కావాలని వారి అనుచరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని గోనుగుంట్ల సూర్యనారాయణ కార్యాలయంలో నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గోనుగుంట్ల తప్పకుండా పోటీ చేయాలని ఏకాభిప్రాయంగా తెలియజేశా మన్నారు. ప్రతి గ్రామంలోనూ నాయకులు ప్రజలందరి అభిప్రాయం సేకరించగా అందరూ కూడా గోరుకుంట్ల సూర్యనారాయణ పోటీ చేయాలని ప్రతి గ్రామములోనూ తిరిగి ఆయన విజయానికి కష్టపడుతామని, ఆయన విజయమే ధ్యేయంగా పాటుపడుతామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ప్రజలు కోరుకుంటున్నాను కోరుకుంటున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కార్యకర్తలు, అత్యంత ఉత్సాహపరితంగా మాట్లాడారు. ఈ అభిప్రాయ సేకరణ గోనుగుంట్ల సూర్యనారాయణ దృష్టికి తీసుకొని వెళ్తామని పెద్దలు కన్వీనర్లు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది నియోజకవర్గము నుండి నాయకులు కార్యకర్తలు, తరలివచ్చారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణములోని పలు మసీదులలో, కేదిరెడ్డి కాలనీ వద్ద గల ఈద్గా మైదానంలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. వేలాదిమంది పట్టణ ముస్లిం సోదరులు ఈద్గా మైదానంకు తమ తమ వాహనాల ద్వారా చేరుకొని, ముత్తువల్లీలు ద్వారా వేలాదిమంది ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా ఈద్ ముబారక్ అని చిన్నారులు కూడా తమ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతను జమాత్ కు వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తదుపరి మత పెద్దలు ముత్వల్లీలు మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లింలు అందరూ సంతోషంగా జరుపుకుంటూ జీవించాలని, ప్రతిరోజు ప్రార్థనలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. అల్లా దయ లేనిదే జీవితం ఉండదని తెలిపారు. సమతా మమతల పర్వమే ఈదుల్ ఫ్రీత్ అని తెలిపారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు కొత్త దుస్తులను వేసుకొని తమదైన శైలిలో నమాజు చేసి అత్యంత వైభవంగా రంజాన్ పండుగను జరుపుకోవడం సంతోషదాయకం అని తెలిపారు. పేదలైన ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకులు, వస్త్ర దాన ము నిర్వహించారు.

**ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు :** పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలుకుతూ ముస్లిం మత సాంప్రదాయ ప్రకారం ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరికి ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వారు వార్డు కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం

**విశాలాంధ్ర-రొళ్ల:** టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎం.రాయాపురం పంచాయతీ కేంద్రంలో బీసీ నాయకులతో కలిసి జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని,వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహో బీసీ కార్యక్రమం నిర్వహించమన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలియజేశారు 34శాతం ఉన్న రిజరేషన్లను 24శాతానికి తగ్గించి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు అన్యాయం చేశారన్నారు. బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మినహా ఒక్క రూపాయి నిధులు కూడా వెచ్చించలేదన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు సముచిత స్థానం కల్పించి వారికి న్యాయం చేసే విధంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు కృషి చేస్తారని తెలిపారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మడకశిర తెదేపా అభ్యర్థి డాక్టర్.సునీల్ కుమార్ గారి సైకిల్ గుర్తుకు ఓటు వేసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. టీడీపీ రాష్ట్ర ఒక్కలిగ సాధికారిక సమితి కన్వీనర్ వి.యం పాండురంగప్ప,రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఎన్ పల్లి సురేష్,సీనియర్ నాయకులు జయరామరెడ్డి,మాజీ సర్పంచులు చిక్కన్న, సన్నరామేగౌడ మండల రైతు అధ్యక్షుడు చంద్రప్ప, రాజప్ప, మెంబర్ తిప్పే స్వామి, బూత్ కన్వీనర్ శంకర్, శివకుమార్, బసవరాజు, జీరిగేపల్లి మంజునాథ్, భద్రేపల్లి హరీష్, దినేష్ చిదానంద, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు

### - పరిస్థితి విషమం, బెంగళూరుకు తరలింపు

**విశాలాంధ్ర-గోరంట్ల:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన గోరంట్ల పట్టణం లోని హిందూపురం రోడ్డులో చోటుచేసుకుంది. పట్టణంలోని కొలిమి చింతమాను వీధిలో కాపురం ఉంటున్న రాయల్ మోడరన్ రైస్ మిల్ యజమాని డీబీ అన్వర్ సాహెబ్ కుమారుడు బిబి మునావర్ ద్విచక్ర వాహనంలో పని కోసం పాలసముద్రం వెళ్తుండగా గుమ్మయగారిపల్లి క్రాస్ దాటగానే మలుపు వద్ద అదుపుతప్పి ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొనడంతో ఎడమ చేయి విరగడంతోపాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరు తరలించినట్లు వైద్యులు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ పట్టణం నందు గురువారం పెనుకొండ నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోయ శ్రీనివాసులను బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు న్యాయవాది, శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అంచలు అంచలుగా ఎదగడం శుభ పరిణామమని సమాజంలో ఏ రంగంలో అయినా నిలదొక్కుకోవడం అంతా సులభమైన పని కాదని, మిత్రులు బాగా చదువుకొని వృత్తిలో రాణిస్తూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోష దగ్గ విషయమని ఆయనను పొగడ్తలతో ముంచెత్తారు. రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, బీజేపీ నాయకులు కృష్ణమూర్తి బహుజన చైతన్య వేదిక నాయకులు వెంకటేశులు, రవికుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో 15 కుటుంబాలు చేరిక

**విశాలాంధ్ర-ఓడిసీరూరల్:** పుట్టపర్తి నియోజకవర్గం ఓడీసీ మండలం ఎద్దుల వారి పల్లికి చెందిన 15 కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, పల్లె రఘునాథ్ రెడ్డి సేవాగుణం మెచ్చి వారు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. సుధాకర్ నాయక్, భీమా నాయక్, గంగరాజు సుధాకర్ నాయక్, దశరథ్ నాయక్, ప్రసాద్ నాయక్, రాజు నాయక్, వెంకటేష్ నాయక్, జే.సునందతో పాటు మరికొందరికి మాజీ మంత్రి పల్లె టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పల్లె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా యువత, మహిళలు పెద్ద ఎత్తున కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలసి కష్టపడి పని చేయాలని, కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో తగిన ప్రాధాన్యం తప్పకుండా ఉంటుందని పల్లె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడిన నాయకుడిని పరామర్శించిన ఎంపీ అభ్యర్థి బీకే పార్థ సారథి

**విశాలాంధ్ర-గోరంట్ల:** మండలంలోని గౌనివారిపల్లి గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ లక్ష్మీనరసప్ప, అతని భార్య నాగమణి, వైయస్సార్ పార్టీ వాలెంటరు హరికృష్ణ దాడిలో గాయపడి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న బాధితులను టిడిపి బూత్ కన్వీనర్ ను తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన ఉమ్మడి హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బి.కె పార్థసారథి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పరామర్శించారు, అనంతరం మలసముద్రం పంచాయతీ జక్కసముద్రం గ్రామానికి చెందిన ఐటిడిపి సభ్యుడు కుమార్ ప్రమాదవశాత్తు కిందపడి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె పార్థసారథి పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, మాజీ సర్పంచ్ తిరుపాల్, నాగభూషణ, ఎర్రయ్య పల్లి నీలకంఠారెడ్డి పాల్గొన్నారు.

# చంద్రబాబు ద్వంద వైఖరిని ఎండగడతాం

### - ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ మక్బూల్

**విశాలాంధ్ర-తలుపుల:** దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వలంటీర్ల వ్యవస్థను, వాలంటీర్లను గతంలో నానా దుర్భాషలాడిన చంద్రబాబు నాయుడు వారి విషయంలో మరోసారి యూటర్న్ తీసుకున్నందుకు సంతోషమే కానీ.. ఉన్నట్టుండి వారిపైన అంత ప్రేమ ఒలకబోయడానికి కారణం మాత్రం గడిచిన వారం రోజులలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులతోపాటు పింఛన్ అందుకుంటున్న అవ్వా తాతలు సైతం టిడిపి నాయకులపై చేస్తున్న విమర్శలకు భయపడడం ప్రధాన కారణం అంటూ కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ విమర్శించారు. గురువారం మండలం పరిధిలోని రాజనాలపల్లి, హరిజనవాడ, ఎనుముల దొడ్డిపల్లి, అగ్రహారం పల్లి, జ్యోతి వాండ్లపల్లి, జ్యోతి వాండ్లపల్లి తండా గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వలంటీర్లను గోనె సంచులు మోసేవారని, ఆడవారిని వేధిస్తున్న రేపిస్టులని ఆరోపణలు చేసిన చంద్రబాబు నేడు అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పడమే కాకుండా వారికి వేతనం పెంచుతానని దొంగ హామీలు ఇస్తున్నాడు. రాష్ట్ర సీఈసీ సభ్యుల పూల శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, సేవాలాల్ జోనల్ ఇన్చార్జ్ డీకే బాబు, మాజీ జడ్పిటిసి కులశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, కుర్లి శివారెడ్డి, అగ్రహారం రాజారెడ్డి పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న నాయకులు

**విశాలాంధ్ర-కదిరి:** టిడిపిలో చేరకపోతే ఇంటితో పాటు పొలానికి రస్తా లేకుండా చేస్తామంటూ టీడీపీ నాయకులు బ్లాక్మెల్ రాజకీయాలు చెయ్యడం సరికా దని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పేర్కొన్నారు. గురువారం ఆయన నివాసం బిఎస్ మక్బూల్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం గాండ్లపెంట మండలం పరిధిలోని గాజులవారిపల్లి పెద్దతాండ పంచాయతీకి చెందిన బి.బిష్లా నాయక్, ఈ.రామ్లా నాయక్ లను స్థానిక టిడిపి నాయకులు భయపెట్టి బలవంతంగా తమ మెడలో వారి పార్టీ కండువా వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ నివాసంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కార్యకర్తలుగానే కాకుండా వార్డు మెంబర్లుగా పనిచేసిన తమను టిడిపి నాయకులు ఇంటితో పాటు మా పొలాలకు దారి లేకుండా చేస్తామని బెదిరించి బలవంతంగా పార్టీ కండువా కప్పారన్నారు. స్వతహాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమైన మేము ఇలా వారి పార్టీలో చేరడం ఇష్టం లేక తిరిగి నేడు మా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్ నాయక్, జై జవాన్ జై కిసాన్ ఆంజనేయులు నాయక్, తిమ్మప్ప నాయక్, రాంప్రసాద్ నాయక్, శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఉట్ల పర్వ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయ ఆవరణంలో ఉత్సాహపరితంగా ఉట్ల మాను పర్వ భక్తుల సందడి నడుమ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకు న్నారు. ఉగాది పండుగ అనంతరం దుర్గమ్మ ఆలయం వద్ద ఉట్లమాను పరిష నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఇట్ల మాను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బోయ కులస్తులు దుర్గమ్మకు తొలిత ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి తప్పట్లు డప్పుల వాయిద్యాలు నడుమ చిందులు వేస్తూ ఉట్లమాను వద్దకు చేరుకున్నారు. అంతలోనే ఉట్లమాన చుట్టూ బురదను కూడా ఏర్పాటు చేశారు. ఉద్యమాలకు బురద అంటించిన తర్వాత పూజలను నిర్వహించి ఉట్లమానుపైకి యువకుడిని తాడు సహాయంతో ఎక్కించారు. పైన కూర్చున్న వ్యక్తి బురదను పుట్ల మానుక పోస్తున్న సమయంలో యువకులు కేరింతలు స్నేహితుల సహాయతో ముట్ల మా అన్న ఎక్కేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. వేలాదిమంది ప్రజలతో పాటు ఉట్ల మాను ఉత్సవ కమిటీ సభ్యులు వద్దే శ్రీనివాసులు, నారాయణస్వామి, రంగుల నారాయణ, సాకే రామచంద్ర, మేకల నారాయణ, రాజా, చిన్న నరసింహులు, వెంకటే శులు, ఆలయ కమిటీ ఈవో వెంకటేశులు, అధ్యక్షుడు పర్వతయ్య పాల్గొన్నారు.

# అలరించిన నాట్య ప్రదర్శన : డాన్స్ మాస్టర్లు

**విశాలాంధ్ర-ధర్మవరం:** హిందువులకు అతి ముఖ్యమైన పండుగ ఉగాది పండుగ. ఈ ఉగాది పండుగ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య ఆచార్యులు బాబు బాలాజీ కమల బాలాజీ రామలాలిత్య శిష్య బృందం 50 మంది బాల కళాకారులు చేసిన నాట్య ప్రదర్శన అందరిని అలరించింది. ఈ సందర్భంగా బాబు బాలాజీ మాట్లాడుతూ ఈ 50 మంది బాల కళాకారులచే గణపతి, నటరాజ, వెంకటేశ్వర, అలివేలు మంగ, రాముడు, శ్రీకృష్ణుడు, దత్తాత్రేయుని వర్ణిస్తూ 21 నాట్య ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు. ఈ నాట్య ప్రదర్శన భక్తాదులను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటికే బాబు బాలాజీ, కమల బాలాజీ నాట్య ప్రదర్శనలు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రదర్శనలు ఇచ్చి మంచి గుర్తింపును పొందడం జరిగింది. భారతీయ సంస్కృతి కళలను ప్రదర్శించుటలో ఈ శిష్య బృందం చేసిన నాట్యం అందరిని అబ్బురపరిచింది. ఎన్నో అవార్డులను, సత్కారాలను వీరు అందుకున్నరు. శ్రీ లలిత నాట్య కళానికేతన్ యొక్క నాట్య ప్రదర్శనలు ధర్మవరం పేరు కీర్తిస్తూ, మంచి గుర్తింపును పొందడం జరిగింది.

# బడుగుల స్ఫూర్తిదాత జ్యోతిరావు పూలే..

**విశాలాంధ్ర-ధర్మవరం:** బడుగుల స్ఫూర్తిదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మేధావి కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబా పులే 197వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యుటిఎఫ్ ధర్మవరం జోన్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శెట్టిపిజయ చంద్రారెడ్డి, రామకృష్ణ నాయక్ రామాంజనేయులు కృష్ణ తేజ లక్ష్మీ నారాయణ వేణు గోపాల్ ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో :** పట్టణంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీ రెడ్డి భూదప్ప, గజ్జల రామాంజనేయులు, అనిల్, మురళి, పూజారి పెద్దన్న, హరికుమార్, రాజేంద్ర ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో భారత సామాజిక విప్లవ ఉద్యమ పితామహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు.

**బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో :** బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఈశ్వరయ్య, బలరాముడు, యజ్జన్న, ముత్యాలప్ప, ఉరుకుందప్ప, ఆర్టీసీ లక్ష్మన్న, తదితరుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

**సాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో:** పట్టణంలోని నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి, లింగమయ్య, శ్రీరాములు, రమణ, ఆంజనేయులు, మహేష్ పాల్గొన్నారు.

**జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో:** జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత సభ్యులు జయశ్రీ, బోయ రవిచంద్ర, అధ్యక్షులు నామాల శంకర, నాయకులు రామ్మోహన్ పాల్గొన్నారు.

# సంక్షేమం కావాలంటే మరొసారి జగన్‌ను ఆశీర్వదించండి..

**విశాలాంధ్ర-రొళ్ల:** రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు మళ్ళీ అందాలంటే మరొకసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని హొట్టేబెట్ట, బి.జి హళ్లి, మల్లినమడుగు పంచాయతీలోని పలు గ్రామాల్లో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరాలంటే మనమంతా మరొకసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఓటు వేసి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఎందుకంటే నేరుగా సంక్షమ పథకాలు పేదవాడికి చేర్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని, అదే టిడిపి అయితే జన్మభూమి కమిటీలతో టిడిపి కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయని సామాన్యుడికి పేదవాడికి సంక్షేమం అందాలంటే మరో మారు సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించడంతో పాటు తమ పార్లమెంటు అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. జగనన్న పాలనలో పైసా ఖర్చు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించారని తెలిపారు.మడకశిర ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తను గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా ప్రకటించిన సత్య సాయి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ గారికి పూలమాల వేసి అభినం దించారు. మాజీ మంత్రి హెచ్.బి నరసేగౌడ్. నియోజకవర్గ పరిశీలు పోకుల అశోక్ కుమార్.ఎన్నికల అబ్జర్వర్ ప్రసాద్ రెడ్డి.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ. ఎంపీపీ కవిత విజయరంగేగౌడు.రాష్ట్ర కుంచిటిగా ఒక్క లిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళిని, సర్పంచ్ ప్రకాష్ వైసీపీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర, వైసీపీ మాజీ మండల అధ్యక్షుడు డాక్టర్ శివప్రసాద్. ఎంపీటీసీలు నాయుకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం : ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్

**విశాలాంధ్ర-ధర్మవరం:** నియోజకవర్గ అభివృద్ధి అధ్యయమని ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేరు కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు కార్యక్రమాలను వారు నిర్వహించారు. ఉదయం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగుల స్ఫూర్తిదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారు చేసిన సేవలను కొనియాడారు. జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకొని, ముందుకు నడవాలని తెలిపారు. సామాజిక దార్శనికుడు, సత్యం, సమానత్వం, ఆయన తత్వమని తెలిపారు. ప్రజా చైతన్య దీప్తి అని అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని, బడుగుల జీవి తాల్లో వెలుగు నింపిన సూర్యుడు అని వారు తెలిపారు. ధర్మపత్నిని సైతం ఉపాధ్యాయునిగా తీర్చిదిద్దిన విజ్ఞాని అని తెలిపారు. అనంతరం సాయిబాబా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. తదుపరి సిఎన్బి కళ్యాణ మండపం వద్ద నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్, రూరల్ మండలాల బిజెపి, టీడీపీ, జనసేన పార్టీల నాయకులతో కార్యకర్తలతో వారు ఎన్డిఏ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజిక అభివృద్ధి లక్ష్యంగా తాను అహర్నిశలు కృషి చేస్తానని, అభివృద్ధి సంక్షేమ పథకాలే నా ధ్యేయమని వారు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసపూరిత ప్రకటనలు అరాచకాలు ఇక సాగవని, అదేవిధంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని పరాజేయం చేస్తానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, కేంద్ర ప్రభుత్వ పథకాలను, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పథకాలుగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేశాడని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సమస్యల పరిష్కారంలో ధర్మవరం నుండి ఆస్తినాపురం వరకు పరిష్కరించే దిశలో కృషి చేస్తానని తెలిపారు. వెనుకంచి వేసే ప్రసక్తి లేదని, ఎవరికీ భయపడే పరిస్థితి నాడు లేదని, నియోజకవర్గ ప్రజలు కూడా అన్ని గమని స్తున్నారని, మార్పు కోసం మాకు స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, టిడిపి, సీనియర్, జూనియర్ నాయకులతోపాటు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 12, ఏప్రిల్ 2024

# వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- ఆలోచించండి, ఓటు వేయండి
- బీసీల ద్రోహి చంద్రబాబు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ఉషశ్రీ చరణ్

**విశాలాంధ్ర-గోరంట్ల:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చేస్తున్న నాయకుడిని గుర్తుపెట్టుకుని ఆలోచించి ఓటు వేయాలని మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని వానవోలు, కమ్మవారిపల్లి పంచాయతీలలో ముమ్మర ప్రచారం నిర్వహించారు, సందర్భంగా ఆమెకు పల్లె పల్లెలో ఘన స్వాగతం పలికారు, అన్ని వర్గాలకు అభివృద్ధి చేయాలన్న తపనతో కృషి చేస్తున్న జగనన్న ప్రభుత్వంలో మరోసారి ఆశీర్వదించాలని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె గ్రామ గ్రామాన తిరుగుతూ అభ్యర్థించారు. ఇంటి ఆడపడుచు గా మీ కృప ఉషశ్రీ చరణ్ ను మరియు హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరుతూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ రోడ్షో కార్యక్రమాలను చేపట్టారు, ఈ సందర్భంగా పూలు చల్లుతూ పూలమాలలతో ఉషాశ్రీ చరణ్ తో పాటు భర్త చరణ్ రెడ్డికి ఘనంగా సత్కరించారు, అజెండా లేని జెండాలు ఏకమై అభివృద్ధి సంక్షేమమే అజెండా గా అన్ని వర్గాల ప్రజలకు సంచిత న్యాయం కల్పిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేస్తున్నారని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకుని ఆయన చేస్తున్న కుట్రలు కుతంత్రాలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సర్పంచులు శ్రీరాములు, చాపట్ల మని శివశంకర్ రెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కె.వి రమణారెడ్డి, నర్సింపల్లి పి వెంకట శివారెడ్డి, సర్పంచ్ సరోజ నాగే నాయక్,హరినాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘురాంరెడ్డి పద్మనాభ రెడ్డి, మేదర శంకర్, ప్రభాకర్ రావు, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, వీర నారాయణరెడ్డి పులేరు సురేష్ రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, మజ్జిగ భాస్కర్ రెడ్డి, అశ్వర్థరెడ్డి,సంపత్ కుమార్ , రాఘవేందర్ రెడ్డి, రంగా రెడ్డి,తులసి కుమార్ తో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే

**విశాలాంధ్ర-పెనుకొండ:** పట్టణము నందు గురువారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అధ్యక్షులు శివరామకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ న్యాయవాది నాగరాజు మాట్లాడుతూ మహాత్మారావు జ్యోతి రావు పూలే 18వ శతాబ్దంలోని ఎన్నో కష్టనష్టాలను చవిచూసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక విప్లవం తీసుకొచ్చిన మహానుభావుడు అని ఆయన తన భార్య సావిత్రి భాయ్ పూలే కు చదువు నేర్పించి మహిళలు కూడా చదువులో రాణించాలని సమాజంలో ఉన్న రుగ్మతులను పోవడానికి పాల ద్రోలడానికి చదువు ఒకటే ముఖ్యమని సమాజంలో మనుషులంతా ఒక్కటేనని ఆధునిక సమాజంలో భేదభావాలు లేకుండా మనిషి బ్రతకటానికి స్వేచ్ఛగా జీవించటానికి చదువు ద్వారానే జీవితంలో మార్పులు రాగలరని నమ్మిన ఏకైక వ్యక్తి అని అందుకోసమే అందరూ చదువుకోవాలని ఉద్దేశంతో ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా చదువు చెప్పించడం చదువు నేర్పించడము ద్వారానే సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని ఆయన యొక్క జయంతిని జరుపుకోవడం ఆయన యొక్క చేసిన సేవలను స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన యొక్క స్ఫూర్తితో మనము భావితరాల వారికి సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, బిజెపి నాయకులు కృష్ణ మూర్తి, రామాంజనేయులు,వెంకటేశులు, రవి, ఆండ్రోస్, రామకృష్ణ, నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యాడికి పట్టణంలోని జామియా మసీదు నుండి ముస్లిం సోదరులు అల్లాహు అక్బర్ అంటూ ప్రవచనాలు చదువ ుకుంటూ ర్యాలీగా బయలుదేరి కోన రోడ్డులోని ఈద్గా మైదానంలో మత గురువులు మహమ్మద్ ఉమర్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**గోరంట్ల:** గోరంట్ల మండల వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు పవిత్రమైన రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా బుధవారం ఆయా గ్రామాలలోని ఈద్గా మైదా నాలలో జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**కణేకల్లు:** మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మత గురువు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**బొమ్మనహాల్:** బొమ్మనహాల్ మండలంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బొమ్మనహాల్ తోపాటు ఉద్దేహాల్, శ్రీధరఘట్ట, దర్గా హొన్నూరు, గోవిందవాడ, ఎళాంజి తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఉదయం ఈద్గా మైదానానికి చేరుకొని ముతావల్లి ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ చేశారు.

**ఉరవకొండ:** ముస్లింల పవిత్ర పండగ రంజాన్ పురస్కరించుకొని ఉరవకొండలో ఈద్గా మైదానంలో గురువారం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు వైసీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వర్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ యువనేత ప్రణయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువనేత నిఖిల్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

**కొత్తచెరువు:** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. కొత్త చెరువులోనే ధర్మవరం రోడ్డు నందు ఉన్న ఈద్ వద్దకు ర్యాలీగా వెళ్లారు. దర్గా ప్రాంతంలో ఉన్న ఈద్ వద్ద మరికొంతమంది ముస్లింలు మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి, ఈద్ వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**పెనుకొండ:** పెనుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు వద్ద, గోరంట్ల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న మసీదు వద్ద పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు స్వీట్ పంపిణీ చేసి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆమె భర్త వెంకటేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివసిస్తున్న కందికుంట రామకృష్ణ భార్య కందికుంట శాంతాకుమారి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వీరికి కూతుర్లు, కొడుకులు గాని ఎవరు లేరు. దీంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి విషయం తెలిపారు. వెంటనే స్పందించిన యాడికి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది. కొడుకులు కూతుర్లు లేనివారికి అన్ని తామై అంత్యక్రియల కార్యక్రమం చేస్తున్న మీ సేవలు ఎనలేనివని కందికుంట రామకృష్ణ, ఆయన బంధువులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బందారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, బడిగింజల వేణు, కాంతమ్మ, సాకోరే శంకరప్ప పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలకు హరీష్ రెడ్డి విరాళం

**విశాలాంధ్ర- ఎన్పీ కుంట:** మండల పరిధిలోని తూర్పు నడిమిపల్లి పంచాయతీ ఆసం వారి పల్లి దగ్గర ఉన్న ఆనంద ఆశ్రమం జరిగే శ్రీరామనవమి ఉత్సవాలకు గురువారం పెడబల్లి కి చెందిన యువ పారిశ్రామికవేత్త ముసల రెడ్డి గారి హరీష్ రెడ్డి విరాళం అందించారు. టీఎన్ల్లి పంచాయతీలోని ఆనంద ఆశ్రమంలో శ్రీరామనవమి ఉత్సవాలను గ్రామంలో వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాలకు తరలి వచ్చే భక్తులందరికీ ఉచిత అన్నదాన సౌకర్యం కల్పించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏడాది శ్రీరామనవమి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. యువ పారిశ్రామికవేత్త పెడబల్లి ముసల్ రెడ్డిగారి హరీష్ రెడ్డి, వైస్ యంపిపి కేశవరెడ్డి, పెడబల్లి పుల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి , ఉమాశంకర్ రెడ్డి ,ఎంపీటీసీ మాధవరెడ్డి,అంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి రామ, లక్ష్మణులు రాజీనామా

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** వైసీపీకి పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఏడో వాడు కౌన్సిలర్ రాజీనామా చేశారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో రాజీనామా ఉత్తరాన్ని ఆ పార్టీకి పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. రామలక్ష్మణులకు పట్టణంలో మంచి పట్టు ఉంది. నియోజకవర్గంలో కూడా వారికి తగిన గుర్తింపు ఉంది. వీరు ఈ నెల 13న పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరనున్నారు. కౌన్సిలర్ లక్ష్మణ రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో పుట్టపర్తికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. తాను స్వయంగా సమస్యల పట్ల ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందన్నారు.పుట్టపర్తి అభివృద్ధిని కాంక్షించే ఆనాడు తాను టిడిపి నుంచి వైసీపీలోకి చేరమన్నారు. సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం విఫలమైనదని ,మనస్తాపం చెంది వైసిపి సభ్యత్వానికి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధితోపాటు పుట్టపర్తి అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని తిరిగి తమ మాతృ సంస్థ లాంటి టిడిపి లో ఈనెల 13న వేలాదిమంది అనుచరులతో టిడిపిలో చేరుతున్నామన్నారు. శనివారం భారీగా బైక్ ర్యాలీ ,ఆటో ర్యాలీలతో మూడు మండలాల్లో ప్రదర్శిస్తామన్నారు.

**మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు :** రామలక్ష్మణులు టిడిపిలో చేరుతానని ప్రకటన విడుదల కావడంతో మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బచ్చల పుల్లయ్య ,పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తోపాటు పలువురు నాయకులు లక్ష్మణరావు మర్యాద పూర్వకంగా కలిశారు. వారు పార్టీలోకి రావడానికి స్వాగతిస్తున్నామన్నారు.

## వైసీపీ వీడి టీడీపీలో చేరిక..

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దం మండలం శేషాపురం గ్రామానికి చెందిన 9వ వార్డు మెంబర్ ఇ నర్సింహులు 12 వ వార్డు మెంబర్ నాగరాజు, 12 వైసీపీ కుటుంబాల వారు నియోజకవర్గ కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. సోమందేపల్లి మండల కేంద్రం చౌడేశ్వరి కాలనీకి చెందిన యువత 11 కుటుంబాలు వారు వైసిపి పార్టీ వీడి సవితమ్మ సమక్షంలో టీడీపీలో చేరగా వారికి కండువాలు వేసి ఆహ్వానించరు.

## టీడీపీ నుంచి వైసీపీలో చేరిక..

**విశాలాంధ్ర-గుడిబండ:** మండలంలోని కేకాతి గ్రామంలో పలువురు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి.శివకుమార్ ఇంటి ఆవరణంలో టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి లోకి తిమ్మప్ప, భూతరాజు, భీమరాజు, బాలకృష్ణ, గుండుమల మారుతిలకు వైసీపీ కండువా వేసి ఆహ్వానించారు. ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి చేయడానికి మనమందరం సిద్ధంగా ఉండాలని జిబి శివకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు, డిఎల్ యంజరేగౌడు, సర్పంచ్ జిబీ కరుణాకర్ గౌడ్, మండల్ బిసి సెల్ కార్యదర్శి పాండు, కేకాతి మారుతి, నిజలింగప్ప, రాజు, సురేష్, నగేష్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మజ్జిగ పంపిణీ

**విశాలాంధ్ర-గోరంట్ల:** గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, గర్భవతులు, రోగులను దృష్టిలో పెట్టుకొని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేడి ఉపశమనం కోసం అందరికి మజ్జిగను దాతల సహకారంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు జగదీశ్వర్ పర్యవేక్షణలో డాక్టర్ వినోద్ కుమార్ శ్రీ సత్య సాయి బాబా ఫోటోకు పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, 100 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.

## పూలే ఆచరణలను కొనసాగిస్తాం

**విశాలాంధ్ర-కదిరి:** భావితరాలకు పూలే ఆచరణలను కొనసాగిస్తామని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన, అణగారిన వర్గాల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.విద్య అనే ఆయుధంతోనే అణగారిన వర్గాల జీవితాలలో మెరుగులు దిద్ది భవిష్యత్తు అనే ఆలోచనతో ముందుకు వెళ్తామన్నారు.పూలే సతీమణి కస్తూరి భాయి పూలే వెనుకబడిన, అణగారిన వర్గాల మహిళలకు విద్యను అందించి వారి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చారని కొని యాడారు.

## టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం

**విశాలాంధ్ర-పెనుకొండ :** మండల పరిధిలోని మునిమడుగు పంచాయతీ నందు గురువారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కవితమ్మ ను హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథిని గెలిపించాలని కోరుతూ మునుమడుగు పంచాయతీలోని అమ్మవారి పల్లి చిన్నపరెడ్డి పల్లి మోటు వారి పల్లి గ్రామాలలో మండల నాయకులు విస్తృత ప్రచారాన్ని చేపట్టారు ఇటీవల తెలుగుదేశం విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు, బాబు గ్యారెంటీ భవిష్యత్ గ్యారెంటీ అంశాలపై ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ ఇంటింటికి కరపత్రాలను పంచారు చిన్న వెంకటరాముడు, కేశవయ్య, సూర్యనారాయణ, శ్రీరామ్ యాదవ్, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, రఘువీరా, ప్రసాద్, గోపాల్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## మండలంలో రెండో విడత ప్రచారం

**విశాలాంధ్ర-గుడిబండ:** గుడిబండ మండలంలో మళ్లీ మన మడకశిర పిలుస్తుంది రా కదలిరా కలసి రా అనే కార్యక్రమంతో ఎన్నికల గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల ప్రచార నిమిత్తం సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ గెలుపు కోసం మండలంలోని కెఎన్‌పల్లి, చిగతుర్పి, తలకెర, మోరబాగల్, గుణే మోరబాగల్ గ్రామాలలో ఎన్నికల ప్రచార గ్రామసభలు పాల్గొంటున్నారని, ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం..

**విశాలాంధ్ర-పామిడి:** మండలం పరిధిలోని పి.కొండాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమం వైకాపా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ వారితో నేరుగా మాట్లాడుతు గ్రామంలో దాదాపుగా 80శాతం అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రోడ్లు గాని డ్రైనేజ్ కానీ నీటి సమస్య కానీ పూర్తిగా పరిష్కరించామని రానున్న రోజుల్లో మరోసారి అందరూ ఆశీర్వదముతో నన్ను ఎమ్మెల్యేగా జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అక్కడికి వచ్చినటువంటి వారిని పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. జానకిరామ్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి ,సునీల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, జెడ్పిటిసి శోభ మధుసూదన్ రెడ్డి, అనిమిరెడ్డి, రంగ నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద గురువారము సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో అకుంఠిత దీక్షతో దేశ ప్రజలని తన సొంత పిల్లలుగా భావించిన ఘనుడు జ్యోతిరావు పూలే అన్నారు. జ్యోతిబాపూలే దంపతులు కృషి, త్యాగ ఫలితమే మనందరి జ్ఞాన ప్రసన్నతకు మూల కారణాలు అన్నారు. అందుకే ప్రజలు జ్యోతిరావు పూలేని మహాత్మా అనే బిరుదుతో సగౌరవంగా సత్కరించు కున్నారు. సీపీఐ మండల కార్యదర్శి ఎ.నాగరంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎ.నారాయణ రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి. రామాంజనేయులు నాయకులు గోపాలకృష్ణ, చిన్న కృష్ణుడు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ రాజారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-గోరంట్ల:** గోరంట్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రాజారెడ్డి వీధిలైటు ఏర్పాటు చేయాలని లైన్మెన్ వినోద్ పై దుర్భాషలాడారని నిరసిస్తూ గురువారం గ్రామపంచాయతీ కార్మికులందరూ విధులను బహిష్కరించి పోలీస్ స్టేషన్ ఎదుట దాదాపు గంటకు పైగా బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఉప సర్పంచ్ రాజారెడ్డి పంచాయతీ కార్మికుడిని ఇష్టారాజ్యంగా దూషించారని, వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే తాము విధులకు వెళ్ళమని భీష్మించికూర్చున్నారు, వెంటనే ఉపసర్పంచ్ రాజారెడ్డి పై చర్యలు తీసుకోవాలని, లైన్మెన్ వినోద్ కుమార్‌కు క్షమాపణ చెప్పాలని దళిత సంఘాలు, జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐ సుబ్బరాయుడుకు పంచాయతీ కార్మికులు వినతిపత్రం సమర్పించారు,దళిత కార్మికుడు వినోద్ కుమార్ కు ఉపసర్పంచ్ క్షమాపణ చెప్పేంతవరకు విధులకు వెళ్ళమని పంచాయతీ కార్మికులు కార్యదర్శికి తెలిపారు.

## ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు..

**విశాలాంధ్ర-గోరంట్ల:** పెనుకొండ నియోజకవర్గం లోని వివిధ మండలాలలో పెనుగొండ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఈద్గా మైదానాల వద్దకు వెళ్లి ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు మిఠాయిలను పంచిపెట్టారు. పెనుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద మరియు గోరంట్ల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న మసీదు వద్ద పవిత్ర రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. అలాగే పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మరియు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ అల్లా దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి రంజాన్ పండగ ప్రతీక అని దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర మాసంలో ఎంతో క్రమశిక్షణ, ఐకమత్యంతో పేదలకు సాయం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగుట్ల గీతాంజలికి ఘన సన్మానం

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** ముదిగుబ్బకు చెందిన ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన లింగుట్ల గీతాంజలి చౌదరిని గురువారం వివిధ రాజకీయ నాయ కులు ఘనంగా సన్మానించారు, .మండల పరిధిలోని వలిం చెర్లోపల్లి గ్రామానికి చెందిన ముదిగుబ్బలో కిరాణా అంగడి ద్వారా జీవనం సాగిస్తున్న కమ్మ సామాజిక వర్గానికి చెందిన లింగుట్ల ఆదినారాయణ , ఉమాదేవిల కుమార్తె గీతాంజలి చౌదరి గత నెలలో ఢిల్లీలోని మీరట్ యూనివర్సిటీ నుంచి కీటక శాస్త్రంలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ ఆనంది భాయ్ పటేల్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం గుంటూరులోని వడ్లమూడి అగ్రికల్చర్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న గీతాంజలి ఉగాది పండుగ సందర్భంగా ముదిగుబ్బలోని తన ఇంటికి వచ్చిన సందర్భంగా సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మండల కన్వీనర్లు చల్ల శ్రీనివాసులు, బాసినేని ప్రభాకర్, తెలుగుదేశం నాయకులు అమరా చెన్నకేశవులు, గురువారం ఆమె ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. సీపీఐ కాంగ్రెస్ టిడిపి నాయకులు మాట్లాడుతూ మధ్యతరగతి వ్యవసాయ కుటుం బానికి చెందిన గీతాంజలి విద్యార్థి దశ నుంచే తన విద్యాభ్యాసంలో చురుకైన విద్యార్థినిగా ఉండి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం గుంటూరు వడ్లమూడి అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఓవైపు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తూనే గత మూడేళ్లుగా మీరట్ యూనివర్సిటీ ద్వారా కీటక శాస్త్రంలో పేను బంక అనే వ్యాధికి సంబంధించి పీహెచ్‌డి పూర్తి చేసి అదే యూనివర్సిటీలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ చేతుల గత నెలలో అరుదైన డాక్టరేట్ పొందడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే యూపీ గవర్నర్ చేత ఈ డాక్టరేట్ పొందిన ఏకైక మహిళగా గీతాంజలి గుర్తింపు పొందడం స్థానికంగా ఎంతో గర్వించదగ్గ విషయమని సీపీఐ నాయకులు చల్లా శ్రీనివాసులు వివరించారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే....

**విశాలాంధ్ర-గోరంట్ల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కేవలం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించి, బడుగు బలహీనర్గాలకు అండగా ఉండే తెలుగుదేశం పార్టీని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ హిందూపురం పార్లమెంట్ బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి బీకే పార్థసారథి, పెనుగొండ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సవితమ్మలు కలసి గోరంట్ల పంచాయతీలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. తొలుత ఆంజనేయస్వామి కాలనీ మోహన్ రావు కాలనీ కసిరెడ్డిపల్లి తిప్పరాజు పల్లి కసిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీ సింగిరెడ్డిపల్లి గుమ్మయ్య గారి పల్లి తదితర ప్రాంతాలలో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు, మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే రాష్ట్రం 20ఏళ్ల వెనక్కి వెళుతుందన్నారు. మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తును ఆలోచించి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపిస్తే ఈ ప్రాంతంలో కియా లాంటి ఎన్నో పరిశ్రమల రావడానికి సహకరించినట్లు అవుతుందని కోరారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కార్యదర్శి అశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి విజయ శేఖర్, వార్డ్ మెంబర్ నాగరాజు, నీలకంఠారెడ్డి, నరేంద్ర రాయల్, రుద్ర, బెల్లాల చెరువు చంద్ర, నిమ్మల కిష్ట, మల్లాపల్లి శ్రీధర్, వెంకటరెడ్డి గిరిధర్ గౌడ్, బాలకృష్ణ చౌదరి ఉత్తమ్ రెడ్డి గట్టు చంద్రశేఖర్ రెడ్డి పచ్చ అశోక్,ఋషభ దేవుడు, గుమ్మయగారిపల్లి ప్రకాష్, చాంద్ భాషా, బిజెపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీనరసు, వెంకటాచలం

వైరింగ్ నరేష్, జనసేన నాయకులు సురేష్ కుమార్, వెంకటేష్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.